

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





**Voice of the leader**

విజన్ 2020 కల నేడు సాకారమైంది. అప్పుడు ప్రారంభించిన వ్యవస్థలు ఇప్పుడు ఉజ్వలంగా ఉన్నాయి. 11 ఏళ్ళ క్రితం నాటిన చెట్టుగా ఐఎస్‌బి కూడా వృద్ధి చెందింది.



వాతావరణం

32° 24°-32° గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

ఆది 31° సోమ 30° మంగళ 31°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



“ భారతీయులు స్వతహాగా గణితంలో ప్రతిభావంతులు. గణితం, ఇంగ్లీషు కలిస్తేనే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ. ఇదే విషయం బిల్‌గేట్స్‌కు చెప్పా. ఒక్క మైక్రోసాఫ్ట్ తీసుకువస్తే దాని వెనుక పలు సంస్థలు వస్తాయని అప్పటి ఆలోచన. - చంద్రబాబు నాయుడు

# నిబద్ధతే ఆయుధం

## ఐఎస్‌బి వేడుకల్లో చంద్రబాబు

రాష్ట్రానికి, ప్రజలకు సేవ చేయాలన్న నిబద్ధత ఉంటే ఎన్ని అవరోధాలనైనా అధిగమించవచ్చు అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అపజయాలు ఎదురైనప్పుడు వాటిని ఏవిధంగా స్వీకరిస్తారు అని ఐఎస్‌బి వ్యవస్థాపక డీన్ ప్రమథ్ రాజ్ సిన్హా అడిగిన ప్రశ్నకు చంద్రబాబు పై విధంగా సమాధానమిచ్చారు. ప్రపంచంలోని అత్యుత్తమ సంస్థలలో ఒకటైనా ఐఎస్‌బి ద్విదశాబ్ది ముగింపు వేడుకల్లో చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమథ్ చంద్రబాబుతో ముఖాముఖి నిర్వహించారు. ప్రమథ్ అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానాలిచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం తాను రూపొందించిన విజన్ 2029 గురించి చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం అమెరికన్ల తలసరి ఆదాయం 60 వేల డాలర్లు ఉందన్నారు. అయితే అమెరికాలోని ప్రవాస భారతీయుల తలసరి ఆదాయం 1,29,000 డాలర్లకు చేరుకుందని చంద్రబాబు తెలిపారు. అత్యంత సంపన్న సమాజంగా ఉన్న యూదులను భారతీయులు ఏవిధంగా అధిగమించగలరన్నది వివరించారు. డిజిటల్ టెక్నాలజీ, డెమోగ్రాఫిక్ డివిడెండ్ లను ప్రభుత్వ విధానాలతో సమన్వయం చేసుకొంటే శక్తివంతమైన భారతీయ సమాజం రూపుదిద్దుకుంటుందని అభిప్రాయ పడ్డారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం నెలకొనేందుకు సాంకేతిక పరిజ్ఞానం దోహపడుతుందని చెప్పారు. ప్రభుత్వ విధానాలకు సుపర పరిపాలన జోడించడం ద్వారా జిఎస్‌డిపిని పెంపొందించవచ్చన్నారు. 2014-19 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ జిఎస్‌డిపి సగటున 10.8 శాతంగా నమోదు కావటం అందుకు ఉదాహరణ అని చెప్పారు. ప్రభుత్వ విధానాల రూపకల్పనలో జిఎఫ్ఎస్‌టి గణనీయమైన పాత్ర పోషిస్తున్నదని చెప్పారు. యువత ఉద్యోగాల కోసం వెంపర్లాడకుండా ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

LISTEN WATCH

**అభిప్రాయం**

కమీషన్ల కోసమే చిత్తూరు డెయిరీని జగన్ అమూల్‌కు కట్టబెట్టారా?



| అవును | లేదు | తెలీదు |
|---|---|---|
| 92% | 4% | 4% |

రేపటి ప్రశ్న : టెండర్ల విషయంలో న్యాయసమీక్షా విధానం అమలవుతున్నదని మీరు భావిస్తున్నారా?

**చైతన్య దీపిక**



దయచేసి ఏదో ఒక బటన్ నొక్కి మాకు జీతాలు పంపండి మహాప్రభో!

## హైదరాబాద్‌ను మించేలా అమరావతి

హైదరాబాదును మించిన నగరంగా అమరావతిని తయారు చేయాలనుకున్నా, హైదరాబాద్ అనేది విస్తరణతో అభివృద్ధి చెందింది. పూర్తిగా కొత్త నగరం కావడంతో అమరావతికి మరింత అనుకూలత ఏర్పడింది అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన ఐఎస్‌బి ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చంద్రబాబు మాట్లాడుతూ ఏపి ప్రజలు పారిశ్రామిక అనుకూల మనస్తత్వం కలవారని చెప్పారు. రాష్ట్రంలోని నీటి వనరులతో ప్రతి ఎకరానికి నీరు అందించే అవకాశ ముందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాలు సృష్టించే వారి జాబితాలో భారతీయులే అధికంగా ఉన్నారని చెప్పారు. 2047 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ బలీయం కాగలదని అభిలషించారు.

**కొత్త సొబగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

అమరావతి పేజీ 4



అమరావతి నుండి పాస్టన వరకు

రాష్ట్రీయం పేజీ 7



అధైర్యపడొద్దు : గొట్టిపాటి

ప్రజావాణి పేజీ 9



టీడీపీ పాలనలో మహిళా రక్షణకు పెద్దపీట : అనిత

ప్రత్యేకం పేజీ 14



నాకు రోల్ మోడల్ చంద్రబాబు : సిన్హా

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీల సంక్షేమానికి సబ్ ప్లాన్ అమలు చేయడంతో పాటుగా వారికి సబ్సిడీపై రుణాలు అందజేయాలి. వారి సంక్షేమానికి ప్రభుత్వం సహకరించాలి.

- కిడారి శ్రవణ్ కుమార్, మాజీ మంత్రి

సహకరించండి

సిద్ధంకావాలి

## అరాచక పాలనకు చరమగీతం పాడాలి

రాష్ట్రంలో అరాచకపాలనకు చరమగీతం పాడాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ పిలుపునిచ్చారు. గజపతినగరం మండలంలోని సీతారాంపురం గ్రామంలో గురువారం రాత్రి ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు లెంక సత్యనారాయణ, మిత్తిరెడ్డి ఈశ్వరరావు పాల్గొన్నారు.

కదలిరండి

## నిరుపేదలకు జరిగే అన్యాయాలపై యువత పోరాడాలి

నిరుపేదలకు జరిగే అన్యాయాలపై గ్రామాల్లో యువత పోరాటం చేయాలని చీపురుపల్లి టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కోరాడ రామకృష్ణ అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ నేత కిమిడి నాగార్జున అడుగుజాడల్లో నడుస్తూ మండల స్థాయి టిడిపి నాయకుల అండదండలతో పార్టీని అభివృద్ధి చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. సమస్యలను ప్రజలకు వివరించాలని, వైసిపి అరాచకాలు అడ్డుకోవాలన్నారు.

ఆశాభావం

## సీఎంగా మళ్లీ చంద్రబాబు రావాలి

మళ్లీ సీఎంగా చంద్రబాబు నాయుడు రావాలని రౌతు పేట గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రౌతు వెంకటరమణ రాయగడ రమణ అన్నారు. గురువారం రాత్రి ఇదేం కర్మ మన రాష్ట్రానికి పోస్టర్ రిలీజ్ చేశారు. గ్రామములో ఇంటింటికి వెళ్లి వైసిపి చేసిన కార్యక్రమాల వలన ప్రజలు ఎంతో నష్టపోయారని వివరించారు. ప్రజల సొమ్మును ప్రజలకే ఇచ్చి గొప్పలు చెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.



# అవినీతిపై జగన్ సూక్తులు చెప్పడం హాస్యాస్పదం: బుద్ధ

- దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది
- అనకాపల్లి ఇన్‌చార్జి బుద్ధ నాగ జగదీశ్వరరావు

మంత్రులంతా అవినీతికి దూరంగా ఉండాలని సాక్షాత్తు ముఖ్యమంత్రి జగన్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు విమర్శించారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంత వరకు మీరు సంపాదించింది చాలదని ఇకపై అవినీతికి దూరంగా ఉండాలని సూక్తులు చెప్పడం, దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని, రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా ఏర్పాటు చేసి సామంత రెడ్డి రాజులకు అప్పగించి ఉన్నారని ఆరోపించారు. విజయ్ సాయి రెడ్డి అవినీత తారాస్థాయికి చేరుకోవడం వల్ల తద్వారా పార్టీకి చెడ్డపేరు వస్తుందని తెలుసుకొని రెండో కృష్ణుడు వైవి సుబ్బారెడ్డిని ప్రవేశపెట్టారని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. ఇలాంటి ముఖ్యమంత్రిగా ఉంటే అవినీతి రాజ్యమేలుతుందని, ఆవు పొలంలో మేస్తే దూడగట్టున మేస్తుందా అందరికందరూ ఆలీబాబా 40 దొంగలు అని, ఎన్నికల సమీపిస్తున్నాయని ఇప్పటివరకు దోచుకున్నది చాలని ఇకపై ఆరోపణలు రాకుండా చూసుకోవాలని జాగ్రత్త చెబుతున్నారని అన్నారు.

# సంక్షేమం పేరుతో సామాన్య ప్రజలను దోపిడీ చేస్తున్నారు

పొందూరు మండలం గోరింట గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు కూన రవికుమార్ పాల్గొని ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో ఉన్న ధరలకు, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలకు ప్రజలు బేరీజు వేసుకోవాలని, జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత సంక్షేమ పథకాల అమలు పేరుతో సామాన్య ప్రజలను దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల టిడిపి అధ్యక్షులు సిహెచ్ రామ్మోహన్ రావు, మాజీ పొందూరు ఏఎంసి అధ్యక్షులు అన్నెపు రాము పాల్గొన్నారు.

దారుణం

## ఉపాధి కల్పనలో ప్రభుత్వం విఫలం

యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పనలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రవికుమార్ అన్నారు. వైసిపి పాలనలో యువత ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని చెప్పారు. పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని



## రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి కానరావడం లేదు

శ్రీకాకుళం జిల్లా, టెక్కలి మండలం, లింగాలవలస పంచాయతీ, బలరాంపురం గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి అంటూ టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు బగాది శేషు మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. టిడిపి ప్రభుత్వంలో ఒక ట్రాక్టరు ఇసుక రూ.2వేలు ఉండగా, జగన్ ప్రభుత్వం మూడు రెట్లు పెంచిందని ఆరోపించారు. పెరిగిన ధరలు తగ్గాలంటే చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి కానరావడం లేదని, ఉన్న పరిశ్రమలు వెనుక్కు వెళ్లి పోతున్నాయన్నారు. టిడిపి నేతలు మామిడి రాము, రెయ్యి ప్రీతిష్, బెహరా కాళీ, ఇప్పిలి జగదీష్, అన్నెపు వాసు, సంపతిరావు భాస్కరరావు, దవల రామారావు, బగాది సునీల్, బసవల అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.



LISTEN

శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొని, నిరుద్యోగ యువతకు ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసిపి ప్రభుత్వ పాలన ప్రజలకు శాపంలా మారింది. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ విధానాలపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైసిపిని గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారు.
-గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే

# బిక్కవోలులో అంబేద్కర్ విగ్రహానికి అవమానం: నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

-ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహం
-బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాకలో భారత రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్. అంబేద్కర్ విగ్రహన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విగ్రహన్ని సందర్శించి, దళిత సంఘాలకు సంఘీభావం తెలిపారు. వారికి తెలుగుదేశం పార్టీ తరుపున పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఇటీవల కాలంలో గత వారం రోజులుగా పందలపాకలో ఇటువంటి సంఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నాయని తెలిపారు.



LISTEN

విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నల్లమిల్లితోపాటు సూర్యప్రకాష్, స్వామి, శివ, సురేష్, ఆది నారాయణరెడ్డి, వెంకటరామారెడ్డి, సుబ్బారెడ్డి, దేవాదానా రెడ్డి, వెంకటరామారెడ్డి, గ్రామ నాయకులు కోరారు.

## సంక్షిప్తం

వినతి

### వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలి

తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు గ్రామంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్య క్రమంలో నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ వలవల మల్లిఖార్జున రావు (బాజ్జి)ఇంటింటికి వెళ్ళి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అభిప్రాయ సేకరణ పత్రంలో వివరాలు రాసి, పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612కి మిస్డ్ కాల్ ఇచ్చారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.

ఆదర్శం

### విలువలు పాటించే నాయకుడు వైటి రాజా

తణుకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు యలమర్తి తిమ్మరాజా (వై.టి.రాజా) జయంతిని తణుకు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో వై.టి. రాజా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తణుకు నియోజకవర్గానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని అన్నారు. సామాజిక సేవలు అందించడంలో వై.టి. రాజా ముందుండేవారని అన్నారు.

ఆందోళన

### సమస్యలు పరిష్కారం కోసమే పోరాటం

కళ్ళుండి కబోదిలా వ్యవహ రిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కళ్ళు తెరిపించేందుకే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు ఏలూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులో 35వ డివిజన్ గౌరీదేవి గుడి వద్ద జరిగిన కార్యక్రమంలో చంటి పాల్గొన్నారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు దాదాపు 14 అంశాల్లో ప్రజాభిప్రా యాలను తీసుకున్నారు.వీటిపై పోరాడాతామన్నారు.

# అస్తవ్యస్త రోడ్లు, కంపుకొడుతున్న డ్రైనేజీలు ఇదేం ఖర్మ రాష్ట్రానికి

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి పనులు దూరమయ్యాయని టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. వీరవాసరంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికే కార్యక్రమాన్ని నిర్వహించారు. సీతారామలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి పరిసరాలు పరిశుభ్రం చేసేవారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి లేదని స్థానిక ప్రజలు ఇదేంకర్మ డ్రైనేజీలకని వాపోతున్నారన్నారు. మెంటే పార్థసారథి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గత మూడున్నర సంవత్సరాలుగా ప్రజా సమస్యలు గాలికి వదిలేసిందన్నారు.

ఆవేదన

### దళితుల బాధలు పట్టని ప్రభుత్వం

తాడేపల్లిగూడెం దళితులపై వైసీపీ ప్రభుత్వం కరాళ నృత్యం చేస్తుందని టిడిపి పార్టీ ఎస్సీ మోర్చా నాయ కులు ముప్పిడి రమేష్, చెప్పుల వాసులు అన్నారు. టిడిపి కార్యాలయంలో ఎస్సీ మోర్చ సమావేశంలో మాట్లాడుతూ దళితుల సంక్షేమానికి వైసీపీ సర్కార్ తిలోదకాలు ఇచ్చిందన్నారు.

పాలన వైఫల్యం

### తాళ్లరేవులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి విశేష స్పందన

తాళ్ళరేవు పంచాయతీలోని పక్షుల పుంత ఏరియాలో ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, అమలా పురం పార్లమెంట్ ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్ ఆధ్వర్యంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి పాకెట్ క్యాలెండర్ ఇచ్చి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో చెల్లి వివేకానంద, దూళిపూడి వెంకట రమణ, టేకుమూడి లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



LISTEN

అమలాపురం ఉప్పలగుప్తం మండలంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో నిమ్మకాయల చెల్లయ్య నాయుడు, ఆనందరావు తదితరులు

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఆఖరుకు చెత్తపై కూడా పన్ను వేసిన నయవంచక ప్రభుత్వమిది. ఎక్కడా లేని విధంగా వాటర్ మీటర్ల అంశాన్ని తెరపైకి తీసుకురావడం దారుణం.

- పెందుర్తి శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి

సంక్షిప్తం

పోరాటం

## టీడిపి ప్రభుత్వం వచ్చాక సమస్యలు సమసిపోతాయ్..

తిరువూరు నియోజకవర్గంలోని గంపలగూడెం మండలం పెదకొమిరలో శుక్రవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం జరిగింది. టీడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్ పాల్గొని సమస్య లు అడిగి తెలుసుకున్నారు. టీడిపి ప్రభుత్వం వచ్చాక అన్ని సమస్యలు తీరిపోతాయని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జగన్ ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రజలకు వివరించారు.

బహుమానం

## వధూవరులకు నారా లోకేష్ పెళ్లి కానుక

దుగ్గిరాల గ్రామానికి చెందిన యార్లగడ్డ పున్నారావు కుమార్తె వివాహానికి టీడిపి యువనేత నారా లోకేష్ శుక్రవారం పెళ్లి కానుక పంపించారు. నూతన వధూవరులు నవ్య, ఏడుకొండలును ఆశీర్వదిస్తూ ఆయన ఈ కానుక పంపారు. టీడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, గ్రామ అధ్యక్షుడు కాకా బాబు, టీఎన్‌యూఎస్ అధ్యక్షుడు వల్లూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అన్న ప్రసాదం

## 142వ రోజూ నిర్విరామంగా అన్న క్యాంటీన్

టీడిపి నాయకుడు శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలో నిర్విరామంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ శుక్రవారం 142వ రోజుకు చేరింది. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకుల ఉద్యోగులు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు ఇక్కడ భోజనం చేస్తున్నారు. శుక్రవారం 630 మంది భోజనం చేశారు.

# అమరావతి నుంచి హస్తిన వరకు.. ఢిల్లీ వెళ్లిన రాజధాని రైతులు

ఒక్కటిగా..

రాజధాని రైతులు ఉక్కు పిడికిలి బిగించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోనే నిరసనలు చేపట్టిన అమరావతి రైతులు ఉద్యమాన్ని దేశ రాజధాని ఢిల్లీ వరకూ తీసుకెళ్లారు. అమరావతి ఉద్యమం చేపట్టి మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా మూకుమ్మడిగా ఢిల్లీకి బయల్దేరారు. జాతీయ స్థాయిలో తమ నిరసనను తెలియజేయడానికి సిద్ధమయ్యారు. ఉద్యమానికి ఏడాది పూర్తయినప్పుడు 2020, డిసెంబరు 17న రాయపూడిలో వివిధ పార్టీల నాయకులతో భారీ సభ నిర్వహించారు. రెండో ఏడాది 2021న వెంకన్న సన్నిధి వరకూ పాదయాత్ర నిర్వహించారు. ఇప్పుడు మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా తమకు జరుగుతున్న అన్యాయాన్ని అందరి దృష్టికి తెచ్చేందుకు హస్తిన యాత్ర చేపట్టారు. పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి శుక్రవారం రైలెక్కారు. వివిధ పార్టీల నాయకులతో పాటు రాజధాని రైతులు బయల్దేరారు. వయసు, తర తమ భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా కదిలారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జాతీయస్థాయిలో తమ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికే ఈ యాత్ర చేపట్టామన్నారు.

కలిసికట్టుగా..

### అన్నిపార్టీల వారికీ తెలియజేస్తాం..

రాష్ట్రంలోని పరిస్థితులను ఢిల్లీలోని అన్ని పార్టీల వారికీ తెలియజేస్తామని అమరావతి రైతులు పేర్కొన్నారు. రాజధాని రైతుల పట్ల రాష్ట్రం ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు.



LISTEN

కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంచికచర్ల మండలంలోని టీడిపి కార్యాలయంలో శుక్రవారం పేదలకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తదితరులు పాల్గొన్నారు.



LISTEN

చిలకలూరిపేటలోని పలు వార్డుల్లో శుక్రవారం మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' జరిగింది. టీడీపీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు.

అన్న బాటలో..

## ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగుదేశం ప్రజాసేవ

ఎన్టీఆర్ చూపించిన తోవలో సేవే ప్రధాన మార్గంగా పనిచేస్తున్న పార్టీ టీడిపి అని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. విజయవాడ ఆటోనగర్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం పేదలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ఈ శిబిరంలో 405 మందికి కళ్లజోళ్లు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో గద్దె పాల్గొన్నారు. స్వయం ఉపాధి నిమిత్తం యు.మల్లేశ్వరరావుకు రూ.15 వేల విలువ చేసే టిఫిన్ బండిని గద్దె తన సొంత నిధుల నుంచి ఇచ్చారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ సేవతోనే రాజకీయం చేయాలని, తద్వారా ప్రజలకు దగ్గరవ్వాలనేది టీడిపి విధానమన్నారు. ప్రతిపక్షాలను అణగదొక్కటం, ప్రశ్నించిన వారిని బెదిరించడమే లక్ష్యంగా వైసిపి రాజకీయం చేస్తోందన్నారు. ప్రతి కుటుంబం నెలకు రూ.15 వేలు సంపాదించుకునే ఉపాధి మార్గాలను చంద్రబాబు కల్పిస్తే, ఆ ఉపాధి మార్గాలు నాశనం చేసి సంవత్సరానికి రూ.15 వేలు ఇచ్చి పేదలను కడుపేదవారిగా జగన్ మారుస్తున్నాడన్నారు.

చైతన్యరథం

బడుగు, బలహీనవర్గాలు టీడీపీ పక్షాన ఉండటాన్ని చూసి ఓర్వలేకే జగన్ వారి పథకాలు రద్దు చేస్తున్నారు. సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.
- ముత్తముల అశోక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే



https://www.telugudesam.org/

ఎప్పటికి మోక్షమో

డిమాండ్

## తక్షణమే ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలి

నవంబర్ జీతాలను ప్రభుత్వం ఇప్పటికీ చెల్లించకపోవడం శోచనీయమని దర్శి తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల్లో ఒక భాగమేనన్నారు. చివరికి అప్పులు పుట్టక జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఆంధ్ర రాష్ట్రం ఉందని పాపారావు ఎద్దేవా చేశారు. తక్షణమే ప్రభుత్వం జీతాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

భరోసా

## నాయుడుపేటలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట పట్టణం, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి అధ్యక్షతన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం నియోజకవర్గ పరిశీలకురాలు రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి పరిమిన తాజ్ హాజరయ్యారు...

తెలుసుకోండి

## అసంబద్ధ విధానాలతో ప్రజలు అప్పుల పాలు

వైసిపి ప్రభుత్వ అసంబద్ధ విధానాలతోనే ప్రజలు అప్పుల పాలయ్యారని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి విమర్శించారు. శుక్రవారం సీతానాగులవరం, తర్లుపాడు మండలంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. గ్రామంలో మహిళలు నారాణరెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితేనే బాగుపడుతుందన్నారు.



LISTEN

కనిగిరి నియోజకవర్గం వెదుళ్ళచెరువులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి

# మాండూస్ తుపాను బాధితులను తక్షణమే ఆదుకోవాలి: పొన్నుబోయిన

స్పందించండి

మాండోస్ తుఫాను కారణంగా నష్టపోయిన జిల్లా రైతాంగాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నుబోయిన చంచలబాబు యాదవ్ శుక్రవారం డిమాండ్ చేశారు. మూడేళ్లుగా డిసెంబర్ మాసంలో వస్తున్న తుపాను కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని. రైతులు వేసిన పంటలు చేతికి అందే సమయంలో ఈ రకంగా జరగడం దారుణమన్నారు. నెల్లూరు జిల్లాలో రైతులు వరి నాట్లు ముగించుకొని ఎకరానికి దాదాపు పది నుంచి పదిహేను వేలు పెట్టిన పెట్టుబడి తుపాను కారణంగా పనికిరాకుండా పోయిందన్నారు. మినుము, పెసర, బత్తాయి ఇతర వాణిజ్య పంటలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. అసలే గిట్టుబాటు ధరలు లేక రైతులు పండించిన పంటకు ప్రభుత్వం డబ్బు చెల్లించకుండా తీవ్ర నష్టాలకు చూస్తున్న రైతులకు, మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టుగా తుపాను వచ్చి పడిందని, దీంతో రైతులు డీలా పడ్డారన్నారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరానికి రూ. 20 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని, అన్ని రకాల వ్యవసాయ రుణాలపై వడ్డీ మాఫీ చేయాలని సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు సరఫరా చేయాలని ఆయన కోరారు. వ్యవసాయాధికారులతో పంటల నష్టాన్ని తక్షణమే లెక్కించాలన్నారు.

ఇలాగైతే ఎలా?

### ధరల పెంపుతో తీవ్ర ఇబ్బందులు

అలాగే రాష్ట్రంలో నిత్యావసరాల ధరలు పెరిగి పోతున్నాయని, పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చంచల బాబు అన్నారు. పాలన అధ్వానంగా ఉందని, త్వరలో టిడిపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ఆయన పేర్కొన్నారు.



LISTEN

పామూరు మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇన్చార్జ్‌లు, ముఖ్య నాయకులతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి.

## ఎక్కడ చూసినా టిడిపి అభివృద్ధే కనబడుతోంది

కందుకూరు 2వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు నార్నే రోశయ్యతో పాటు పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వారు చెప్పిన సమస్యలు రాసుకున్నారు. పట్టణంలో ఏ ప్రాంతానికి వెళ్లినా టిడిపి చేసిన అభివృద్ధే కళ్ల ముందు కనిపిస్తోందని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని, చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఆ దిశగా ప్రజలు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఈ మూడున్నరేళ్లలో వైసిపి ప్రభుత్వం అందరినీ మోసం చేసింది. పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోవడంతో యువతకు ఉపాధి కరువై ఇబ్బందులు పడుతున్నారు.

– భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే

## సంక్షిప్తంగా..

నిరసన

### కడప నగరంలో టిడిపి నాయకుల పర్యటన

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమంలో భాగంగా టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌చార్జి అమీర్‌బాబు శుక్రవారం కడప నగరంలో పర్యటించారు. టిడిపి నగర అధ్యక్షుడు సానపురెడ్డి శివ కొండారెడ్డితో కలిసి నగరంలోని అన్ని డివిజన్లలో తిరిగారు. ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ అన్యాయం, అరాచకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు.

ఆందోళన

### వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన గుణపాఠం చెప్పాలి

ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో శుక్రవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం జరిగింది. టిడిపి జమ్మలమడుగు ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

ఆవేదన

### ధరల పెంపుతో సామాన్యుల బేజారు

నిత్యావసర సరుకులు, ఇసుక ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరిచారని, మద్యం మాఫియాను రాష్ట్రంలో పెంచి పోషిస్తున్నారని టిడిపి కోడుమూరు ఇన్‌చార్జి ఆకేపోగు ప్రభాకర్ అన్నారు. కర్నూలు జిల్లాలోని కోడుమూరు నియోజకవర్గం గూడూరు మండలంలోని చనుగొండ్లలో శుక్రవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం జరిగింది. టిడిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



LISTEN

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలంలో శుక్రవారం 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..' కార్యక్రమం జరిగింది. టిడిపి నియోజకవర్గ నేత చిన్న రెడ్డయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఆగ్రహం

### ధరలు అమాంతం పెంచి సామాన్యుల నడ్డి విరిచారు

వివిధ రకాల వస్తువులపై ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారని శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక గార్లదిన్నెలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం జరిగింది. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను అమాంతం పెంచేసి సామాన్యుల బతుకు దుర్భరం చేశారన్నారు. త్వరలో ప్రజలే వైసిపి పాలనకు చరమగీతం పాడతారన్నారు.

# ధరలు బరువై.. ఉద్యోగాలు కరువై.. అధ్వానంగా రాష్ట్ర పరిస్థితి

టిడిపి డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి.. ఘనంగా 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..'

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమంలో భాగంగా డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలం, అలేబాద్ తాండాలో శుక్రవారం టిడిపి నాయకులు పర్యటించారు. ప్యాపిలి మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఇసుక ధరలు పెరిగాయని, సామాన్యుల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందన్నారు. ఉద్యోగ అవకాశాలు లేక యువత వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. పాలన అస్తవ్యస్తంగా మారడంతో సామాన్యుల పరిస్థితి గందరగోళమైందన్నారు. టిడిపి హయాంలో రాష్ట్రానికి అనేక కంపెనీలు వచ్చాయని, వైసిపి వచ్చాక అనేక కంపెనీలు వేరే రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయన్నారు. ఫలితంగా ఉద్యోగాలు రావడమే గగనమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు.

మండిపాటు

### ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు...

మాజీ ఎంపీపీ రాఘవేంద్ర మాట్లాడుతూ సామాన్యుల పరిస్థితి గందరగోళంగా ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు.



LISTEN

మడకశిర మండల పరిధిలోని ఉప్పిడిపల్లి గ్రామంలో రోడ్లపై వరినాట్లు వేసి నిరసన తెలుపుతున్న టిడిపి నేతలు

# రాష్ట్రీయం





జిసిల పథకాలు, ప్రత్యేక ప్రోత్సాహకాలు, చదువులకు రాయితీలు, వృత్తులకు చేయూత టిడిపి హయాంలో 2,400కోట్లు 3.14 లక్షలమందికి లబ్ధి. నేడు పదవుల పేరిట జిసిలతో వైసిపి ఆటలు.

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి






LISTEN

మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు నాయకత్వంలో గుడివాడలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. టిడిపి వాణిజ్య విభాగ నాయకులు పాల్గొన్నారు

ధైర్యం

## అధైర్యపడొద్దు: గొట్టిపాటి

కొలసపాడు మండలం చలివేంద్ర గ్రామంలో తుపాను ప్రభావంతో దెబ్బతిన్న శనగ పంటను శుక్రవారం అద్దంకి టిడిపి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని ఎమ్మెల్యే రవికుమార్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఫోన్‌లో వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.



సంక్షిప్తం

అన్యాయం

## వైసిపి పాలనలో దళితులకు రక్షణ లేదు

వైసిపి పాలనలో దళితులకు రక్షణ లేదని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే వైసిపి మూసివేసిన అన్నా క్యాంటీన్లను వెంటనే తిరిగి ప్రారంభిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదల ఆకలి కేకలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డే కారణం అని మండిపడ్డారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా దళితవాడలో ఇంటింటికీ వెళ్లి టిడిపి హయాంలో ప్రవేశపెట్టి, వైసిపి రద్దు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. దళితులపై దాడులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొదటి వరుసలో నిలబెట్టిన ఘనత జగన్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాథ్, పోతల శ్రీనివాసరావు, దొడ్డి రాము, భాను, కచ్చకళ్ళసత్రిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయానికి తిలోదకాలు

## వీడియో కాన్ఫరెన్సు ద్వారా విచారణ అప్రజాస్వామికం

### విద్యుత్ నియంత్రణ చట్టం స్ఫూర్తికి విరుద్ధం
### ఎపిఈఆర్‌సికి పయ్యావుల కేశవ్ లేఖ

ఈ ఏడాది కేవలం వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాత్రమే విచారణ చేపట్టాలని కమీషన్ నిర్ణయించడం అప్రజాస్వామికమని పయ్యావుల కేశవ్ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ లేఖ రాశారు. విద్యుత్ నియంత్రణ చట్టం స్ఫూర్తికి విరుద్ధమన్నారు. మెజిస్ట్రేట్ నుంచి సుప్రీంకోర్టు వరకు అన్ని విచారణలు బహిరంగంగా జరుగుతున్నాయి. సుప్రీంకోర్టు విచారణలు కూడా ప్రత్యక్ష ప్రసారాలు చేస్తున్న సమయంలో ఏ.పీ.ఈ.ఆర్.సీ వీడియో కాన్ఫరెన్స్ కే పరిమితం అవడం వినియోగదారుల ప్రయోజనాలకు గండికొట్టడమే. అన్ని కార్యాలయాలు ఆంధ్రప్రదేశ్‌కు తరలివచ్చినా ఇప్పటికీ ఎపిఈఆర్‌సి కార్యాలయం హైదరాబాద్‌కే పరిమితమైందన్నారు. వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు తరలించి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. విద్యుత్ నియంత్రణ మండలి 2023 జనవరి 19, 20, 21లలో అభ్యంతరాల నమోదుకు కేవలం మూడు రోజులు మాత్రమే అవకాశం కల్పించారు. సంస్థలు, సంఘాలు, సామాన్యులు విద్యుత్ టారిఫ్‌లపై తమ అభ్యంతరాలు నమోదు చేయుటకు కేవలం మూడు రోజులు సమయం ఎలా సరిపోతుందన్నారు. జిల్లాకు ఒకరోజు చొప్పున అన్నీ జిల్లాలలో జరపాలలన్నారు. గత ఏడాది సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదికలో రూ.6,165 కోట్ల ట్రూఅప్ భారాన్ని వినియోగదారులపై డిస్కంలు ప్రతిపాదించాయి. ట్రూఅప్ భారాన్ని రద్దు చేయాలని పార్టీలు, ప్రజాసంఘాలు ఆందోళన చేయడంతో రూ.2,910 కోట్లు వసూలుచేసుకుకేందుకు అనుమతి ఇవ్వడంతో ఆ మొత్తాన్ని డిస్కంలు ఈ ఏడాది ఆగష్టు నుంచే వసూలు చేయడం మొదలుపెట్టాయన్నారు. ఈ ఏడాది మూడు డిస్కంలు ప్రతిపాదించిన యూనిట్ విద్యుత్ కొనుగోలు రేట్లలో కూడా తేడాలు ఉన్నట్లు తెలుస్తోందన్నారు. విద్యుత్ సంస్థల సామర్థ్యం పెంచుకోకుండా ప్రభుత్వ సబ్సిడీలు, ప్రభుత్వ సంస్థల బకాయిలు వసూలు చేసుకోకుండా వినియోగదారులపై భారాలు మోపడాన్ని ఎపిఈఆర్‌సి అనుమతించరాదని లేఖలో ప్రస్తావించారు.

ఆగ్రహం

## విద్యా వ్యవస్థ గాడి తప్పింది

సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థ గాడి తప్పిందని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు అన్నారు. శుక్రవారం కర్నూల్ నగరలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీని నిర్వహించారు. రామాంజనేయులు మాట్లాడుతూ జీవో నెంబర్ 52ను తీసుకొచ్చి పాఠశాలలను విలీనం చేసి గ్రామీణ ప్రాంత విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారు.

## సంగం డెయిరీని కాపాడుకునే సత్తా పాడి రైతులకు ఉంది

సంగం డెయిరీని కాపాడుకునే సత్తా, సమర్థత పాడిరైతులకు ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. మంత్రి అప్పలరాజు సంగం డెయిలీ మెడపై కత్తిపెట్టి, అధికారబలంతో లాక్కోవచ్చు అనుకుంటున్నారని, ఆయనకాదు, ఆయన తాతలు దిగివచ్చినా సంగండెయిరీని లాక్కోలేరని ఆయన హెచ్చరించారు. సంగం డెయిరీని అంగుళం కూడా కదిలించలేరన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజు భాష, ప్రవర్తన చూస్తే, పశులుకూడా ఆయన్ని తన్నేలా ఉన్నాయన్నారు. పశు నష్టపథకం కింద పాడిరైతులకు ఇవ్వాల్సిన రూ.250కోట్లు ప్రభుత్వం, ఎందుకు ఇవ్వడంలేదో అప్పలరాజు సమాధానం చెప్పాలన్నారు.



LISTEN

వైద్యుడైన అప్పలరాజు తనప్రాంతంలోని కిడ్నీబాధితులకు మెరుగైనవైద్యాన్ని ప్రభుత్వ పరంగా ఎందుకు అందించడం లేదు?

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1958



సినీనటి జయసుధ జన్మదినం. సహజ నటిగా గుర్తింపు పొందారు. జాతీయస్థాయిలో పలు అవార్డులు గెలుచుకున్నారు.




చైతన్యరథం

శనివారం, 17 డిసెంబర్ 2022

1923 100 2023

షష్టినరోజు

ఎన్ టీ రామారావు



ఛాన్సలర్ హెూదాలో 1986 లో విజయవాడలో వైద్య విశ్వ విద్యాలయాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా ఎన్టీ రామారావు.

## చిక్కీల సరఫరా లోను నొక్కుడు బాగోతం

మ మద్యపాన నిషేధం, అవినీతి నిర్మూల, పాలనలో పారదర్శకత. ఇవి జగన్ అధికారం చేపట్టక ముందు చేపట్టిన తర్వాత ఆర్భాటంగా చేసిన అన్ని హామీల మాదిరిగానే వీటికి కూడా జగన్ మనసులో ఇప్పుడు చోటే లేకుండా పోయింది. ప్రస్తుతానికి చర్చనీయాంశంగా మారింది పారదర్శకత. ముఖ్యంగా టెండర్ల విషయంలో. టెండర్ల ఖరారులో న్యాయ సమీక్ష విధానాన్ని జగన్ ప్రభుత్వం తీసుకువచ్చింది.రూ. 100 కోట్ల పైబిలుకు టెండర్లన్నీ దీని పరిధిలోకి వస్తాయని, పారదర్శకత పాటిస్తామని వైసిపి సర్కార్ దండోరా వేసుకుంది. ఇందులో ముఖ్యమైనది స్కూల్ పిల్లలకు సరఫరా చేసే చిక్కీల వ్యవహారం. ఈ నెలలో ఇంతవరకు చాలా మందికి జీతాలు, పెన్షన్ డబ్బులు పడనేలేదు. అప్పు పుడితేనే జీతాలు, పెన్షన్లు వేస్తామని జగన్ సర్కార్ ప్రతిసారి తేల్చేస్తుంది. కానీ చిక్కీల టెండర్ల విషయంలో మాత్రం చాలా ఉదారంగా వ్యవహరిస్తోంది. ఈ ఏడాది వేరుశనగ పంట దిగుబడి బాగుంది. కొత్త టెండర్లకు వెళితే చిక్కీల ధర తగ్గే అవకాశం ఉంది. ప్రభుత్వంపై భారం కూడా తగ్గుతుంది. అయినా ఈనెల చివరితో గడువు ముగియబోతున్నా ప్రస్తుత ధరలకే పాత టెండర్లనే కొనసాగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం చిక్కీల సరఫరా సక్రమంగా జరగడం లేదని, అందులో నాణ్యత ఉండటం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పేరుకు న్యాయ సమీక్ష అంటూ ప్రచారం వేసుకుని ఇప్పుడు దాని పరిధిలోకి రాకుండా కాంట్రాక్ట్ ను ముక్కలు ముక్కలుగా విడగొట్టడంలో మర్మమేమిటో వివరంగా చెప్పనక్కర్లేదు.

## వలంటీర్ల వ్యవస్థ దుర్వినియోగం

ఓ టర్లను ప్రభావితం చేయడానికి వలంటీర్ల వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోంది. రానున్న టీచర్లు, పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు బోగస్ ఓటర్లను నమోదు చేయించే విషయంలో వీరు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారన్నది నగ్న సత్యం. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదులో బోగస్ పేర్లను సైతం నమోదు చేశారని ఆరోపణలున్నాయి. అధికార పార్టీకి ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని వలంటీర్లు బెదిరింపులకు సైతం దిగుతున్నారు. తన పార్టీ ఓటు బ్యాంకును పెంచుకునే విధంగా వలంటీర్ వ్యవస్థను వైసిపి ప్రభుత్వం వాడుకుంటున్న విషయం బహిరంగ రహస్యమే. ఈ వ్యవహారానికి అడ్డుకట్ట వేయడానికి ఎన్నికల సంఘం తక్షణం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## తెలుగుదేశం హయాంలో సంక్షేమానికి సరికొత్త రూపు




శ్రీనివాస ప్రసాద్

సా మాజిక న్యాయం, సంక్షేమం పేరుతో ప్రభుత్వం వివిధ వర్గాలను మభ్య పెడుతోంది. పాలకుల మాటల్లోని డొల్లతనాన్ని ఆయా సామాజిక వర్గాలు ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్నాయి. ప్రధానంగా 'కాపు' సామాజిక వర్గానికి టిడిపి హయాంలో అమలు జరిపిన పథకాలకు తిలోదకాలిచ్చింది. రాష్ట్ర రాజకీయాలు సామాజిక వర్గాలచుట్టూ పరిభ్రమిస్తున్నాయి. ఇది అవాంఛనీయమే. అయినా అనివార్యంగా మారింది. వివిధ సామాజిక వర్గాలను మచ్చిక చేసుకునేందుకు అధికారపార్టీ రకరకాల విన్యాసాలను ప్రదర్శిస్తోంది.



ప్రధానంగా కాపు సామాజిక వర్గానికి తాము ఎంతో చేశామని అధికార పార్టీ నాయకులు ఊదరగొడుతున్నారు. వాస్తవానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 'కాపు' సామాజికవర్గం సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు జరిపిన విషయాన్ని పార్టీలకు అతీతంగా ఆ వర్గ నాయకులు గుర్తుచేసుకుంటున్నారు. 2014 నుంచి 19 వరకు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో 'కాపు' సామాజికవర్గ సంక్షేమానికి పెద్దపీట వేశారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి మూడువేల కోట్ల రూపాయల మూల ధనాన్ని సమకూర్చారు. వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ లకు భంగం వాటిల్లకుండా అగ్రవర్ణ పేదల కోటా (ఈబిసి)లో విద్య, ఉద్యోగ రంగాలలో 5శాతం రిజర్వేషన్ లు కల్పించారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌తో కలిపి దాదాపు రూ. 4.200 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపు జరిపారు. కాపు కార్పొరేషన్ ద్వారా 2లక్షల 11వేల 99 మంది లబ్ధిదారులకు రూ.2.918 కోట్ల రూపాయల స్వయం ఉపాధి రుణాలు అందచేశారు. 'కాపు' సంక్షేమానికి టిడిపి హయాంలో అమలు జరిపిన పథకాలు ఎన్ని కొనసాగుతున్నాయి? ప్రస్తుత ప్రభుత్వం అంతకుమించి ఏమేర ప్రయోజనం చేకూరుస్తుందనే విషయాన్ని బేరీజు వేసుకోవాల్సిన అవసరముంది.

WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



రైతులు 30% ప్రకృతి విపత్తులు వలన నష్టపోతుంటే 70% ప్రభుత్వ నిర్లక్ష్యం వలన నష్టపోతున్నారు. నష్టపోయిన ప్రతి రైతుకూ నష్టపరిహారం అందించాలి.
- గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే, అద్దంకి

## ఏమన్నారంటే



### బిసిల సంక్షేమంపై శ్వేతపత్రం విడుదల చేయాలి: బచ్చుల

బిసిల సంక్షేమంపై నోరుతెరిస్తే అబద్ధాలు చెప్పే ముఖ్యమంత్రి, వారికేం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని టిడిపి ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు ప్రభుత్వాన్ని నిలదీశారు. బిసిలకు జగన్ చేస్తున్న మోసం మాటల్లో చెప్పలేనిదన్నారు. బిసిల సంక్షేమంపై జగన్ పిట్టలదొర వేషాలేస్తున్నారని మండిపడ్డారు. బిసి కార్పొరేషన్లు వేసి రెండేళ్లైనా ఛైర్మన్లు, డైరెక్టర్లు ఉత్సవ విగ్రహాలుగానే మిగిలారని ఎద్దేవా చేశారు. టిడిపి ప్రభుత్వం బిసి ఫెడరేషన్లతో అన్నికులాలకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పించిందన్నారు. చంద్రబాబు ఇచ్చిన రూ.34వేలకోట్ల బిసి సబ్‌ప్లాన్ నిధులు ఏమయ్యాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



### టిడిపి పాలనలో మహిళల రక్షణకు పెద్దపీట: అనిత

వచ్చే చంద్రబాబు పాలనలో మహిళల రక్షణకు పెద్దపీట వేస్తామని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. జగన్ పాలనలో మహిళకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. మహిళలను ఓటు బ్యాంకుగా జగన్ వినియోగించుకున్నారన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో 2019-21 వరకు 22వేలపై మహిళల మిస్సింగ్ కేసులు రావడం సిగ్గుచేటన్నారు. దీనిని బట్టి రాష్ట్రంలో మహిళల భద్రత ఎంత ఉందో అర్థమవుతోందన్నారు. ఏపిని గంజాయి సరఫరాలో మొదటి స్థానంలో చేర్చిన ఘనత జగన్‌దే అన్నారు. దిశ చట్టానికి చట్టబద్ధత కల్పించాలని ఎందుకు అడగడం లేదని మండిపడ్డారు.



### బిసి కార్పొరేషన్ వ్యవస్థ జగన్ నాశనం చేశారు: అచ్చెన్నాయుడు

బిసి కార్పొరేషన్ వ్యవస్థను జగన్ నాశనం చేసారి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. పదవి తీసుకున్నాక ప్రమాణ స్వీకారం, ఇప్పుడు పదవీ విరమణ తప్ప బిసి కార్పొరేషన్ ఛైర్మన్ల రెండేళ్ల పదవీ కాలంలో ఏ ఒక్కరికీ పైసా ప్రయోజనం చేయలేదన్నారు. బీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించి, సొంత కాళ్లపై నిలబడేలా చేసే కార్పొరేషన్లకు రూపాయి కూడా బడ్జెట్ కేటాయించకుండా కాళ్లు విరిచేశారని మండిపడ్డారు. బిసిలకు ఏం చేశారని ఎవరైనా ప్రశ్నిస్తే దాడులు, దౌర్జన్యాలకు దిగుతున్నారని, లెక్కలు అడిగితే కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తున్నారు. ఇదేనా బీసీ సంక్షేమం? అని సూటిగా ప్రశ్నించారు.



### పారిశ్రామిక రంగంపై విషసంస్కృతి: ధూళిపాళ్ల

జగన్ సీఎం అయ్యాక రాష్ట్ర పారిశ్రామికరంగంపై విషసంస్కృతి మొదలైందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. పాలకులు పారిశ్రామికవేత్తల మెడపై కత్తిపెట్టి, వారిఆస్తులు, వ్యాపారాలు లాక్కుంటున్నారన్నారు. నచ్చినవారికి మేలుచేయడానికి, ప్రజలప్రయోజనాల్ని కాలరాస్తున్నారన్నీ మండిపడ్డారు. గంగవరంపోర్టులో రాష్ట్రప్రభుత్వానికి ఉన్న వాటాను అతితక్కువధరకు అమ్మిన వైసిపి ప్రభుత్వం, కాకినాడ పోర్టుని, కాకినాడ ఎస్ఈజెడ్ పోర్టుని అరబిందో కంపెనీకి కట్టబెట్టిందన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని తనకు నచ్చినవారికి మేలుచేయడానికే జగన్ ఉపయోగిస్తున్నారని విమర్శించారు.

## ఇదేం ఖర్మ

### ప్రశ్నించే బీసీ నేతల ఆస్తులు ధ్వంసం




LISTEN

ప్రేమ చూపిస్తున్నట్లు నటించి ప్రశ్నించే బిసి నేతల ఆస్తులు ధ్వంసం చేయడం 'ఇదేం ఖర్మ' బిసిలకు. అన్యాయంగా అయ్యన్న ఇంటి గోడను కూల్చివేసారు.

### బిసిలకు బిస్కెట్లు ఇచ్చి... వారి బంగారం కొట్టేశారు

1. రూ.30 వేల కోట్లు బీసీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళింపు
2. 8 వేల ఎకరాల బీసీ అసైన్‌మెంట్ భూముల కబ్జా
3. 'ఆదరణ' పనిముట్లు పంపిణీ రద్దు
4. బీసీ పారిశ్రామిక రాయితీలు రద్దు
5. బీసీ బ్యాక్‌లాగ్ పోస్టులు రద్దు
6. బీసీ విదేశీ విద్య రద్దు
7. బీసీ పెళ్ళి కానుకలు రద్దు
8. బీసీ భవనాలు రద్దు
9. బీసీ స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ రద్దు
10. జీవో నెం.217 ద్వారా మత్స్యకార వృత్తికి ఉరి

We against YCP

LISTEN

జగన్ మూడున్నరేళ్ల కాలంలో బిసిలకు అరకొర నిధులు విదిల్చి, వారికి రావాల్సిన వేల కోట్ల రూపాయులు దారి మళ్లించేశారు. 'ఇదేం ఖర్మ'

# బెజవాడ గజగజ

## గంజాయి మత్తులో బెజవాడ




బెజవాడ గంజాయితో గజగజా వణికిపోతోంది. విద్యార్థులు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు గమనించకపోతే అంతే సంగతులు. చదువుకునే వయస్సులో విద్యార్థులు.. మత్తుకు బానిసలవుతున్నారు. దమ్ముకు పరి తపిస్తున్నారు. అందుకోసం ఎంతైనా ఖర్చు చేస్తున్నారు. పాకెట్ మనీనే కాదు, అప్పులు చేసి మరీ గంజాయి పీలుస్తున్నారు. బీటెక్, మెడికల్ స్టూడెంట్స్ మాత్రమే కాదు డిగ్రీ, ఇంటర్, చివరకు టెన్త్ విద్యార్థులను కూడా టార్గెట్ చేశారు గంజాయి స్మగ్లర్లు. దీంతో విజయవాడ కేంద్రంగా గంజాయి, డ్రగ్స్ వ్యాపారం మూడు ప్యాకెట్లు, ఆరు లక్షలుగా సాగుతోంది.

విశాఖ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి విజయవాడకు గంజాయి స్మగ్లింగ్ అవుతోంది. సీక్రెట్ ప్యాకింగ్‌లో, వాసన కూడా పొక్కకుండా ఘాటుగా మిర్చి బస్తాల మధ్యలో ఉంచి గంజాయిని స్మగ్లింగ్ చేస్తున్నారు. ఆటోనగర్, కృష్ణలంక, నున్న, వన్ టౌన్, భవానీపురం కేంద్రాలుగా చేసుకుని కొంతమంది గంజాయి వ్యాపారం చేస్తున్నారు. విద్యార్థులే కాదు, శివారు ప్రాంతాల్లోని పేదలు, కూలీలు, యాచకులు, సన్యాసులు అంతా గంజాయి కోసం ఎగబడుతున్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

సాధారణంగా వంగను ఏడాది పొడవునా సాగుచేయువచ్చు వర్షాకాలం పంట జూన్ జూలై శీతాకాలం పండగ అక్టోబర్ నవంబర్ వేసవిక పంటగా ఫిబ్రవరి మార్చిలో విత్తు కొనినాటుకోవాలి.



# సరికొత్త వంగడాలతో అన్నదాతలకు అధిక లాభాలు

వంగ సాగుతో అన్నదాత బెంగ తీరుతోంది. కూరగాయల్లో రారాజుగా వెలుగొందే వంకాయ తనను పండించే రైతును రాజుగా మారుతోంది. దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంటగా సాగవుతూ అన్నదాతకు అధిక ఆదాయాన్ని అందిస్తోంది. చీడపీడలు తట్టుకునేలా సరికొత్త వంగడాలు మార్కెట్లోకి వస్తుండగా, రైతులకు పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుంది. వంగసాగును రైతులు దీర్ఘకాలిక పంటగా, స్వల్పకాలిక పంటగానూ సాగు చేయవచ్చు. దీర్ఘకాలిక పంట 7-8 నెలల వరకు ఉంటుంది. తెగుళ్లు, చీడపీడలు ఆశించకుండా ఉన్నప్పుడు మాత్రమే దీర్ఘకాలిక పంటకు వెళ్లడం మంచిది. లేకపోతే వ్యయం పెరిగి లాభాలు తగ్గే ప్రమాదం ఉన్నది. వంకాయల్లో తెల్ల వంకాయలు, చిన్న వంకాయలు, పొడుగు వంకాయలు, ఎర్ర వంకాయలు, గుత్తి వంకాయలు ప్రధాన రకాలు.





పశుపోషణ

## గల్గోటు వ్యాధితో మూగ జీవాలకు ప్రమాదం

శీతాకాలంలో జంతువులలో 'హెమరేజిక్ సెప్టిసిమియా' అనే ప్రమాదకరమైన వ్యాధి సోకుతుంది. జంతువులను ఈ వ్యాధి నుంచి రక్షించడం చాలా ముఖ్యం. దీని కారణంగా జంతువులు అకాలంగా మరణిస్తున్నాయి. వర్షాలు ఎక్కువగా ఉన్నప్పుడు ఈ వ్యాధి చాలా వేగంగా వ్యాపిస్తుంది. గల్గోటు వ్యాధి ప్రధానంగా ఆవులు, గేదెలలో సంభవిస్తుంది. ఇది ఒక అంటు వ్యాధి. ఇది బాక్టీరియా ద్వారా వస్తుంది. నీరుచేరే ప్రాంతాల్లో ఈ వ్యాధిని కలిగించే బాక్టీరియా ఉంటుంది. అపరిశుభ్రమైన ప్రదేశాలలో ఉన్న జంతువులు, సుదీర్ఘ ప్రయాణం లేదా అధిక పనితో అలసిపోయిన జంతువులపై ఈ బాక్టీరియా దాడి చేస్తుంది. వ్యాధి వ్యాప్తి చాలా వేగంగా ఉంటుంది. రైతులు పశువుల ద్వారా ఆదాయాన్ని పొందాలంటే అవి రోగాలబారిన పడకుండా తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి.

హెల్ప్‌డెస్క్

## కోడి పిల్లలు మేత తినకపోతే ఇలా చేయండి?

ఈ లక్షణాలను బట్టి.. కోడిపిల్లలు ఎస్కరీషియా కొలై అనే వ్యాధికి గురైనట్లు స్పష్టం అవుతున్నది. బ్రాయిలర్ కోడి పిల్లల్లో ఈ వ్యాధి తీవ్రంగా కనిపిస్తుంది. బ్యాక్టీరియా వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుంది. వ్యాధికి గురైన కోడి పిల్లలు దాణా సరిగా తీసుకోలేవు. ఫలితంగా ఎప్పుడూ నీరసంగా ఉంటాయి. బరువు పెరగకపోవడం వల్ల నష్టం వాటిల్లుతుంది. వ్యాధి ముదిరితే పేగులు ఉబ్బిపోయి కోడి పిల్లలు చనిపోయే ప్రమాదం ఉంటుంది. దాణాతోపాటు నీటిలోనూ కలిపే యాంటీబయాటిక్స్ ద్వారా వ్యాధి సోకిన పిల్లలను కాపాడవచ్చు. కోళ్లకు సానిటైజర్ మందును ఇవ్వడం ద్వారా వ్యాధి రాకుండా నివారించవచ్చు. ఫారమ్ కోళ్ల కంటే పెరటి కోడి మాంసం ఎక్కువగా రావడమే కాకుండా రుచిగా కూడా ఉంటుంది.



పంట ధరలు

| | |
|---|---|
| ఉల్లిపాయలు..........23 | బంగాళాదుంప..........30 |
| టమోటా..........14 | క్యాబేజీ..........15 |
| పచ్చిమిరపకాయలు..........20 | అల్లం..........82 |
| బీట్‌రూట్..........24 | వంకాయలు..........14 |
| క్యారెట్..........25 | దోసకాయ..........30 |
| | వెల్లుల్లి..........102 |

## పందిరి బీరతో ఏడాది పొడవునా లాభాలు

కూరగాయల సాగు రైతులకు ప్రతిరోజూ ఆదాయం తెచ్చిపెడుతోంది. వ్యాపారులు, ఉద్యోగుల కన్నా ఎక్కువ సంపాదించే అవకాశం కల్పిస్తున్నది. అలాంటి కూరగాయల పంటల్లో బీరకాయ ముఖ్యమైంది. తక్కువ సమయంలోనే పంట చేతికి వస్తుంది. అంతేకాకుండా, ఈ కూరగాయకు మార్కెట్‌లో 365 రోజులూ మంచి డిమాండ్ ఉంటుంది. కాబట్టి, పందిరి విధానంలో సాగు చేస్తూ, సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే భారీ లాభాలు పొందే అవకాశం ఉంది. బీరకాయల్లో జగిత్యాల లాంగ్, పూసా నస్దర్, జైపూర్ లాంగ్, నేతిబీర ముఖ్యమైన రకాలు. కరీంనగర్ జిల్లాకు చెందిన రకం జగిత్యాల లాంగ్. ఈ రకానికి చెందిన కాయలు 50 నుంచి 60 సెంటీమీటర్ల పొడవుతో సన్నగా ఉంటాయి. అధిక దిగుబడి ఇస్తుంది. అయితే అధిక ఉష్ణోగ్రతను ఈ రకం తట్టుకోలేదు. కాబట్టి, వేసవిలో సాగు చేయకపోవడమే మంచిది.



చైతన్యరథం

https://www.telugudesam.org/

బీజేపీ రాష్ట్రాన్ని మోసం చేసిందనడం తప్పు ప్రచారం.మద్యం విక్రయాలపై వైసిపి ప్రభుత్వం డిజిటల్ పేమెంట్‌లు ఎందుకు చేయడం లేదు. రాష్ట్రంలో అవినీతి పేరుకుపోయింది.

-దగ్గుపాటి పురందేశ్వరి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి






# చైనాకు చెక్ పెట్టే అగ్ని-ఎ క్షిపణి ప్రయోగం విజయవంతం

5,000 కి.మీ. కంటే ఎక్కువ దూరాన్ని ఛేదించే కలిగే అగ్ని అణు సామర్థ్యం గల బాలిస్టిక్ క్షిపణికి సంబంధించి పరీక్షలను భారత దేశం విజయవంతంగా నిర్వహించింది. ఇది దేశ వ్యూహాత్మక నిరోధకానికి గణనీయమైన ప్రోత్సాహాన్ని కలిగిస్తుందని రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. మునుపటి కంటే ఇప్పుడు క్షిపణిలో కొత్త సాంకేతికతలు, పరికరాలను ధ్రువీకరించడానికి ఈ పరీక్షను నిర్వహించినట్లు వారు తెలిపారు. 'అవసరమైతే అగ్ని-ఎ క్షిపణి పరిధిని పెంచగల సామర్థ్యాన్ని ఈ ట్రయల్ రుజువు చేసిందని వార్తా సంస్థ ఏఎన్ఐ తెలిపింది. భారత దేశం మొట్టమొదటి అంతర్-ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి (ఐసీబీఎం) అగ్ని-ఎ అభివృద్ధిలో ఉంది. ఒడిశా తీరంలోని అబ్దుల్ కలాం ద్వీపం నుంచి క్షిపణిని ప్రయోగాత్మకంగా ప్రయోగించడం భారత్‌కు చైనాతో కొనసాగుతున్న సరిహద్దు వివాదం నేపథ్యంలో జరిగింది. నవంబర్ 9న అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో భారతదేశం-చైనా సైనికులు ఘర్షణ పడ్డారు. ఫలితంగా ఇరువైపులా కొంతమంది సైనికులకు స్వల్ప గాయాలయ్యాయి. జూన్ 2020లో గాల్వాన్ లోయలో దశాబ్దాలుగా రెండు పక్షాల మధ్య అత్యంత తీవ్రమైన సైనిక వివాదానికి కారణమైన భీకర ఘర్షణ తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు గణనీయంగా దెబ్బతిన్నాయి. పదివేల మంది సైనికులు భారీ ఆయుధాలతో గస్తీ చర్యలు చేపట్టడంతో ఇరుపక్షాలు క్రమంగా తమ మోహరింపును పెంచాయి.

విరామం

## డిసెంబర్ 17 నుంచి జనవరి 1 వరకు సెలవులు

వచ్చే శీతాకాల సెలవులు డిసెంబర్ 17 నుంచి జనవరి 1 వరకు సుప్రీంకోర్టు బెంచ్ అందుబాటులో ఉండదని భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ శుక్రవారం తెలిపారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు గురువారం రాజ్యసభలో చేసిన ప్రకటన నేపథ్యంలో సుప్రీంకోర్టులో సీజేఐ చేసిన ప్రకటన ప్రాముఖ్యతను సంతరించుకుంది.



అభివృద్ధి

## 7వ వందే భారత్ రైలు తయారీ పనులు ప్రారంభం

చెన్నై ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్)లో 7వ వందే భారత్ రైలు తయారీపనులు ప్రారంభమయ్యాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి లోగా పనులు పూర్తిచేయాలని అధికారులు నిర్ణయించారు. ఐసీఎఫ్‌లో ఇప్పటివరకు రూ.97 కోట్లతో ఆరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు తయారుచేయగా, ఇది ఏడవది.



తీర్పు

## హత్య కేసులో ముఖ్తర్‌కు జైలు

అజయ్ రాయ్ సోదరుడిని హత్య చేసిన కేసులో గ్యాంగ్‌స్టర్‌గా మారిన రాజకీయ నాయకుడు ముఖ్తార్ అన్సారీ, అతని సహచరుడికి అదనపు సెషన్స్ జడ్జి 10 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. గ్యాంగ్‌స్టర్స్ చట్టం కింద అన్సారీ, సింగ్‌లను దోషులుగా నిర్ధారించిన కోర్టు వారికి పదేళ్ల జైలు శిక్ష విధించిందని అదనపు జిల్లా ప్రభుత్వ న్యాయవాది నీరజ్ కుమార్ తెలిపారు.

అప్రమత్తం

## రాజౌరి జిల్లాలో ఉగ్రవాదుల దాడి ఇద్దరు మృతి, మరొకరికి గాయాలు



జమ్మూ కాశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున సైనిక శిబిరం వెలుపల జరిగిన కాల్పుల్లో ఇద్దరు పౌరులు మరణించగా, మరొకరు గాయపడినట్లు అధికారులు తెలిపారు. గుర్తు తెలియని టెర్రరిస్టులు ఈ ఘటనకు బాధ్యులుగా పోలీసులు చెప్పారు. సంఘటన జరిగిన వెంటనే, స్థానిక నివాసితులు వీధుల్లోకి వచ్చారు. ఆర్మీ క్యాంపు ఆల్ఫా గేట్ వెలుపల హత్యలను నిరసిస్తూ శిబిరంపై రాళ్లు రువ్వారు. ఘటనపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ జమ్మూ-పూంచ్ జాతీయ రహదారిని దిగ్బంధించిన స్థానికులను శాంతింపజేసేందుకు సీనియర్ సివిల్, పోలీసు అధికారులు రంగంలోకి దిగారని అధికారులు తెలిపారు.

షెడ్యూల్

## మే 21 నుంచి నీట్ యూజీ పరీక్షలు

వచ్చే మే 7న మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్ యూజీ నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం తెలిపింది. కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ రెండవ ఎడిషన్ మే 21 నుంచి 31 వరకు నిర్వహిస్తామని ప్రకటించింది. ఈ సంవత్సరం అన్ని కీలక పరీక్షల షెడ్యూల్ ముందుగానే ప్రకటించామని తెలిపారు. జేఈఈ-మెయిన్ జనవరి 24 నుంచి 31 వరకు నిర్వహిస్తారు. రిపబ్లిక్ డే మినహా పరీక్ష రెండో సెషన్ ఏప్రిల్‌లో ఉంటుంది. పరీక్ష కోసం దరఖాస్తులు డిసెంబర్ 15 నుంచి నవరి 12 వరకు ఆమోదిస్తారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీ నూతన ప్రెసిడెంట్‌గా ఓ నల్లజాతీయురాలు నియమితులయ్యారు. ఆఫ్రికన్ అమెరికన్ అయిన క్లాడిన్ గేను సెర్చ్ కమిటీ ఎంపిక చేసింది. దీంతో విశ్వవిద్యాలయంలో అత్యున్నత పదవిని చేపట్టనున్న తొలి నల్లజాతీయురాలిగా రికార్డు సృష్టించారు.






LISTEN

భారత్‌కు చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు, రష్యా ప్రభావాన్ని తగ్గించి, భారత్‌తో మరింత బలమైన స్నేహ బంధాలను కొనసాగించేందుకు అమెరికా ఆర్థిక సాయాన్ని అందించేలా రక్షణ బిల్లును ఆమోదించింది.

# అమెరికన్ పార్లమెంటు భవనం ఎదుట ప్రవాసాంధ్రుల ప్రదర్శన

అమరావతి రాజధానిని మార్చడం ఎవరితరం కాదని గుంటూరు మిర్చి యార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు అన్నారు. అమరావతి రాజధాని ఉద్యమానికి మూడేళ్లు పూర్తైన సందర్భంగా, ఢిల్లీలో రైతులు చేపట్టబోతున్న నిరసన కార్యక్రమానికి మద్దతుగా వాషింగ్టన్ డీసీలో అమెరికన్ పార్లమెంట్ భవనం ముందు నిలబడి ప్రవాసాంధ్రులు సంఘీభావం తెలియజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కొవ్వొత్తులు వెలిగించి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ సమావేశానికి భాను మాగులూరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ రాజధానిని మార్చే అధికారం ప్రభుత్వానికి లేదని తెలిసి కూడా మూడు రాజధానులంటూ ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. రైతులు ఉదారంగా భూములు ఇవ్వడమే నేరంలా కనిపిస్తోంది. 2019 డిసెంబర్ 17న జగన్ రెడ్డి మూడు రాజధానులు ప్రకటించి అమరావతి రాజధానికి మరణశాసనం రాశారు. సుప్రీంకోర్టులో విచారణ దశలో ఉన్న సమయంలో ప్రభుత్వం గర్జనలు, ర్యాలీలు, ఆత్మగౌరవ సభలు ఎందుకు పెడుతోందని ప్రశ్నించారు. తానా మాజీ అధ్యక్షులు సతీష్ వేమన మాట్లాడుతూ.. ఎన్నికల్లో అద్భుతమైన రాజధాని నిర్మిస్తానని, గెలిచిన తర్వాత మూడు రాజధానులు కడతానని, నాలుగేళ్ల తర్వాత తెలంగాణలో కలిపితే రాజధానే అవసరం లేదని జగన్ రెడ్డి భావిస్తున్నట్లు ఉంది. సాక్షాత్తూ ముఖ్యమంత్రే రాజధాని అంశాన్ని ఉద్దేశపూర్వకంగా వివాదాస్పదంగా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్ కంచర్ల, రమేష్ అవిర్నేని, సిద్ధార్థ బోయపాటి, హనుమంతరావు వెంపరాల, రమేష్ బాబు గుత్తా, కిరణ్ మావిళ్లపల్లి, శివప్రసాద్ వంగల్లు, కాశీం వెలుతుర్ల, సీతారాం, రామినేని వినీల్, రామకృష్ణ ఇంటూరి, శ్రీనాథ్ రావుల, వెంకటేశ్వరరావు ఎమ్, వీర నారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చర్చ

## జైశంకర్‌తో అమెరికా దౌత్యవేత్త భేటీ

ఉగ్రవాద నిరోధంపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ నిర్వహించే బ్రీఫింగ్‌కు హాజరయ్యేందుకు విదేశాంగశాఖ అండర్ సెక్రటరీ విక్టోరియా నులాండ్ న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో జైశంకర్‌ను కలిశారని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.



విషాదం

## కొండచరియలు విరిగి పడడంతో 10 మంది మృతి

మలేషియాలోని క్యాంప్‌సైట్‌లో శుక్రవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడటంతో కనీసం 10 మంది మరణించారు. ఏడుగురు గాయపడ్డారు. 50 మందికి పైగా తప్పిపోయినట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో ఓ చిన్నారి, మహిళ ఉన్నారు. ఈ విపత్తులో మొత్తం 79 మంది చిక్కుకున్నారని, 23 మంది క్షేమంగా ఉన్నారని అధికారులు తెలిపారు. సెలంగోర్ రాష్ట్రంలో స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3 గంటలకు కొండచరియలు విరిగిపడ్డాయి.

ప్రతిచర్య..

### పాక్ ఉగ్రవాద కేంద్రం

పాకిస్థాన్‌ను 'ఉగ్రవాద కేంద్రంగా' ప్రపంచం చూస్తోందని, దాన్ని చెరిపేసుకునే చర్యలతో పాక్ మంచి పొరుగు దేశంగా ఉండటానికి ప్రయత్నించాలని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ హితవు చెప్పారు. ప్రపంచం మరచిపోలేని ముప్పున్న దేశంగా పాక్‌ను ఆయన అభివర్ణించారు. పాక్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి హీనా రబ్బానీ ఖర్ ఇటీవలి వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, వ్యాఖ్యలను తానూ చూశానని, హిల్లరీ క్లింటన్ చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తుచేశారు.

### ఆసుపత్రిలో థాయ్ రాయల్

థాయ్‌లాండ్ రాజు మహా వజిరాలాంగ్‌కార్న్ పెద్ద కుమార్తె గుండె సమస్య కారణంగా ఆసుపత్రిలో చేరారని, ఆమె పరిస్థితి స్థిరంగా ఉందని రాజభవనం వర్గాలు గురువారం తెలిపాయి. ఈశాన్య నఖోన్ రాట్చసిమా ప్రావిన్స్‌లో బుధవారం తెల్లవారుజామున స్పృహ కోల్పోయిన యువరాణి బజ్రకితియాభా (44) స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తర్వాత ఆమెను హెలికాప్టర్‌లో బ్యాంకాక్‌కు తరలించారు.



ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఉక్రెయిన్‌పై ఒకే ఒక్కరోజులో రష్యా 16 దాడులు చేసిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ చెప్పారు. గురువారం ఉదయం నుంచి ఖేర్సన్‌పై 16 కంటే ఎక్కువ సార్లు బాంబుల దాడికి రష్యా తెగబడిందని చెప్పారు. దాడులకు గురైన ప్రాంతాల్లో డాన్‌బాస్ కూడా ఉందని ఆయనన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/


# చిత్రం

"వారసుడు సినిమాను మహేష్‌బాబుతో చేయాలనుకున్నాం. కానీ డేట్స్ కుదరక చేయలేదు. తర్వాత రామ్‌చరణ్, బన్నీ, ప్రభాస్‌తో చేయాలని చూసినా వాళ్లు ఫ్రీగా లేకపోవడంతో విజయ్‌తో చేశాం"

- దిల్ రాజు, నిర్మాత







2

బాలయ్య హోస్ట్‌గా చేసే అన్‌స్టాపబుల్-2 టాక్ షోకి పవన్ కల్యాణ్‌తో పాటు త్రివిక్రమ్ శ్రీనివాస్, క్రిష్ రాబోతున్నారనే వార్త నెట్టింట వైరల్ అవుతోంది.



## అంధురాలిగా నటించనున్న రష్మిక మంథాన

ఛలో సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన రష్మిక అనతికాలంలోనే స్టార్ హీరోయిన్‌గా పేరు సంపాదించుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో గుర్తింపు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తుంది. ప్రస్తుతం ఈమె ఆశలన్నీ 'మిషన్ మజ్ను' చిత్రం పైనే ఉన్నాయి. సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటించిన ఈ మూవీ స్పై యాక్షన్ జానర్‌లో తెరకెక్కింది. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఈ సినిమాలో రష్మిక అంధురాలి పాత్రలో నటించనున్నట్లు తెలుస్తుంది. సినిమాలో ఈమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉండనుందట. ఈ పాత్ర కోసం రష్మిక సినిమా ప్రారంభానికి ముందు చాలానే రీసెర్చ్ చేసింది. అయితే ఆ సినిమా థియేటర్‌లో రిలీజ్ కాకపోవడం రష్మికను కాస్త నిరాశపరిచిందట. గుడ్‌బై ఫ్లాప్ అవడంతో ఈ బ్యూటీ తన ఆశలన్నీ మిషన్ మజ్ను చిత్రంపైనే పెట్టుకుంది.

## టాలీవుడ్ డ్రగ్స్ కేసు.. రకుల్‌కు మరోసారి ఈడీ నోటీసులు

టాలీవుడ్ డ్రగ్స్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ప్రముఖ సినీనటి రకుల్‌ప్రీత్ సింగ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో గతేడాది సెప్టెంబర్ 3న రకుల్‌ను ఈడీ అధికారులు విచారించారు. అప్పుడు విచారణ మధ్యలోనే రకుల్ వెళ్లిపోయారు. దీంతో ఈడీ అధికారులు ఆమెను పూర్తిస్థాయిలో విచారించలేకపోయారు. ఈ నేపథ్యంలో మరోసారి విచారణకు హాజరుకావాలని ఈడీ అధికారులు రకుల్‌కు నోటీసులు జారీ చేశారు. టాలీవుడ్‌లో డ్రగ్స్ వ్యవహారంపై 2017 జులైలో ఎన్‌డీపీఎస్ చట్టం కింద తెలంగాణ ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# క్రీడలు

భారత్, బంగ్లాదేశ్ మధ్య 2వ టెస్ట్ మ్యాచ్ ఈనెల 22న జరగనుంది.



## ఫైనల్ ముంగిట అర్జెంటీనాకు షాక్.. మెస్సీకి గాయం?

అద్భుతమైన ఆటతీరుతో జట్టును కప్ ముంగిట నిలిపినన అర్జెంటీనా దిగ్గజం లియోనల్ మెస్సీ ఫైనల్లో ఎలా ఆడతాడన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇలాంటి సమయంలో ఓ వార్త అర్జెంటీనాను కలవరానికి గురి చేస్తోంది. మెస్సీ గాయపడ్డాడన్న వార్తలు ఆ దేశాన్ని ఆందోళనలోకి నెట్టేస్తున్నాయి. సెమీఫైనల్ మ్యాచ్‌లో మెస్సీకి గాయాలైనట్లు సమాచారం. దీంతో ప్రాక్టీస్ సెషన్‌కు సైతం మెస్సీ గైర్హాజరవడంతో తుదిపోరుకు దూరమయ్యే అవకాశం ఉందని కథనాలు వస్తున్నాయి.

### నేటి మ్యాచ్‌లు

ఆస్ట్రేలియా x సౌత్ ఆఫ్రికా
(ఉ.5.50 నుంచి)


## ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన భారత్.. బంగ్లాదేశ్‌కు భారీ టార్గెట్




బంగ్లాదేశ్ తో జరుగుతున్న తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్ లో భారత్ డిక్లేర్ చేసింది. 2 వికెట్లకు 258 పరుగుల వద్ద ఇన్నింగ్స్ ను డిక్లేర్ చేస్తున్నట్లు టీమిండియా కెప్టెన్ కేఎల్ రాహుల్ తెలిపాడు. దీంతో బంగ్లా ముందు 512 పరుగుల భారీ విజయ లక్ష్యాన్ని ఉంచింది. టీమిండియా రెండో ఇన్నింగ్స్ లో గిల్ (110), ఛతేశ్వర్ పుజారా (102 నాటౌట్) సెంచరీలు చేశారు. బంగ్లాదేశ్‌ను 150 పరుగులకే కుప్పకూల్చిన భారత్ వెంటనే రెండో ఇన్నింగ్స్ మొదలు పెట్టింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్ (23), శుభ్‌మన్ గిల్ మొదటి వికెట్‌కు 70 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. వన్‌డౌన్‌లో క్రీజులోకి వచ్చిన గిల్ కేవలం 84 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్నాడు. తేనీటి విరామం ముగిసిన వెంటనే సెంచరీ సాధించాడు. ఇందుకు 147 బంతులు తీసుకున్నాడు. రెండో వికెట్‌కు పుజారాతో కలిసి 113 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన అతడిని మెహదీ హసన్ ఔట్ చేశాడు. ఆ తర్వాత పుజారా గేర్ మార్చి 130 బంతుల్లో సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. పుజారా శతకం పూర్తవగానే ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశారు. టీమ్‌ఇండియా నిర్దేశించిన 513 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లా మూడోరోజు ఆట ముగిసే సమయానికి 12 ఓవర్లో వికెట్ నష్టపోకుండా 42 పరుగులు చేసింది. మిగిలిన రెండు రోజుల్లో ఇంకా 471 పరుగులు చేస్తే బంగ్లా విజయం సాధిస్తుంది.

చైతన్యరథం

మైక్రోసాఫ్ట్ వచ్చాక హైదరాబాద్‌లో ఐటి విప్లవం ఊపందుకుంది. హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ రావడమే కాదు. మైక్రోసాఫ్ట్‌కు హైదరాబాద్ సితఊను ఇచ్చింది. మైక్రోసాఫ్ట్ వచ్చాక ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్‌ను అభివృద్ధి చేశాం.



వసంతాల తెలుగుదేశం

# నాకు రోల్ మోడల్ చంద్రబాబు : సిన్హా

చంద్రబాబునాయుడు తనకు రోల్‌మోడల్ అని ఐఎస్‌బి వ్యవస్థాపక డీన్ ప్రమథ్ రాజ్‌సిన్హా చెప్పారు. ఐఎస్‌బి ద్విదశాబ్ది ఉత్సవాలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఏదైనా కార్యక్రమంలో చంద్రబాబుతో పాటు తాను వేదికపై కూర్చుంటే చాలా భావోద్వేగానికి గురి అవుతానని పేర్కొన్నారు. రాజకీయ నాయకులలో ఎన్నో రకాలవారు ఉంటారని కాని అన్నిరకాల మర్యాదలకు అర్హుడైన నాయకుడు చంద్రబాబేనని ఆయన కొనియాడారు. ఆయనతో పరిచయం తను భాగ్యంగా భావిస్తానని సిన్హా చెప్పుకొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన చంద్రబాబు నాయుడు క్యాంపస్ అంతా కలియ తిరిగారు. 11 ఏళ్ళ క్రితం ఐఎస్‌బి క్యాంపస్‌లో తను నాటిన చెట్టును ఆయన పరిశీలించారు. చంద్రబాబను చూసేందుకు ఐఎస్‌బి విద్యార్థులు ఎగబడ్డారు. వారితో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు.





## మాచర్లలో టిడిపి కార్యాలయానికి నిప్పు శ్రేణులపై దాడి

మాచర్లలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులపై వైసిపి నాయకులు కార్యకర్తలు శుక్రవారం రాత్రి ఒక్కసారిగా దాడిచేసారు. వారిపై కర్రలు, రాళ్లు గాజు సీసాలతో దాడి చేయడంతో ఆ ప్రాంతం అంతా ఒక్కసారిగా రణరంగాన్ని తలపించింది. మాచర్ల రింగ్‌రోడ్డు నుంచి ప్రదర్శనగా వెళుతున్న టిడిపి శ్రేణులు మునిసిపల్ కార్యాలయం వద్దకు చేరుకోగానే వైసిపి కార్యకర్తలు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. టిడిపి శ్రేణులు వారిని ప్రతిఘటించడంతో ఘర్షణ తలెత్తి ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ ఘటనలో పలువురు టిడిపి కార్యకర్తలకు గాయాలయ్యాయి. టిడిపి నాయకులకు చెందిన పలు వాహనాలకు వైసిపి కార్యకర్తలు నిప్పంటించారు. పరిస్థితి తీవ్రరూపం దాలుస్తున్నాప్పటికి పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకోక పోవడం గమనార్హం. తరువాత పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. టిడిపి ఇన్‌ఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డిని అరెస్టుచేసి గుంటూరు తరలించారు. అనంతరం వైసిపి శ్రేణులు మరింత రెచ్చిపోయి. టిడిపి కార్యాలయానికి అక్కడ ఉన్న వాహనాలకు నిప్పంటించారు. ఈ సంఘటన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌తో పాటు పలువురు నాయకులు తీవ్రంగా ఖండించారు.

## సంక్షిప్తం

### అభూత కల్పన

11వ పిఆర్‌సి ఒక అభూత కల్పన అని ఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి కూలీల కంటే హీనంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

### సుప్రభాతసేవ రద్దు

శుక్రవారం సాయంత్రం నుంచి ధనుర్మాసం నెల ప్రారంభం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు సుప్రభాత సేవ రద్దు చేసారు. శనివారం నుంచి ఇది అమలులోకి వస్తుంది.

### కేసులు తిరగదోడి

టిడిపి కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఉమామహేశ్వర నాయుడును పాతకేసుల్లో పోలీసులు స్టేషనుకు పిలిపించి నోటీసులు అందజేసారు. నిజవళ్ళి టీడీపీ నాయకుడు రమేష్ ఇంటిని కూల్చినప్పుడు ఈయన అడ్డుకున్నారు.

## మంచి స్పందన

కాకినాడ రూరల్ మండలం పెనుమర్తి గ్రామంలో క్లస్టర్ కర్రి వెంకటరాజు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని వెంకట్రాజు పేర్కొన్నారు. అప్పుడు ప్రజలకు సుపరిపాలన అందుతుందన్నారు.



LISTEN

హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన ఐఎస్‌బి ద్విదశాబ్ది వేడుకల ముగింపు ఉత్సవంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు జ్ఞాపికను అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

త్రవ్వకాలు

## టిడిపి కేంద్ర కార్యాలయానికి ఎన్ఎస్‌జి బృందం



టిడిపి కేంద్ర కార్యాలయాన్ని శుక్రవారం ఎన్ఎస్‌జి బృందం సందర్శించింది. గ్రూప్ కమాండర్ కోషియార్‌సింగ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు చంద్రబాబు ఛాంబర్, ప్రచార రథాలను పరిశీలించారు. పార్టీ కార్యాలయ మేనేజర్ శ్రీకాంత్, పరుచూరి కృష్ణాలకు సూచనలు చేశారు. ప్రచార రథంపై చంద్రబాబు ఎత్తుకు సరిపడేలా గ్లాస్ ఏర్పాటు చేయాలని సూచించారు.

భారం, భారం

## సామాన్యులపై పెను భారం మోపిన వైసిపి

తూర్పు గోదావరి జిల్లా తుని మండలంలో శుక్రవారం నాడు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. తుని టిడిపి ఇన్‌ఛార్జ్ యనమల కృష్ణుడు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి రాసుకున్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ సామాన్యులపై ప్రభుత్వం పెనుభారం మోపిందని అన్నారు.


# ప్రత్యేకం

చైతన్యరథం

https://www.teugudesam.org/

నవ్యాంధ్రప్రదేశ్ లో మేం తెచ్చిన సంస్కరణలతో వరుసగా ఐదేళ్లు 10.80 వృద్ధిరేటు సాధించాం. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ వృద్ధిరేటు 3 శాతానికి ఇటుఇటుగా ఉంది. విధాన నిర్ణయాల కొనసాగింపు అనేది నిరంతర అభివృద్ధికి అవసరం.




కృషి

## అప్పుడు నాటిన విత్తు ఈనాడు మహావృక్షం

ఐఎస్‌బీ హైదరాబాద్ ద్విదశాబ్ది వేడుకల ముగింపు కార్యక్రమానికి తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఐఎస్‌బీ ఏర్పాటు చేసేందుకు తాను చేసిన కృషిని వివరించారు.



సహకారం

## అన్ని రకాలుగా చంద్రబాబు సహకరించారు

ఐఎస్‌బీ నిర్మాణం ప్రారంభమయ్యాక అనేక అడ్డంకులు ఎదురయ్యాయని ఐఎస్ బి తొలి డీన్ ప్రమథ్ రాజ్ సిన్హా తెలిపారు. ఐఎస్ బీపై కొందరు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు వేశారు. ప్రభుత్వం మద్దతు వల్ల ఈ అడ్డంకులను అధిగమించామని చెప్పారు. అన్ని రకాలుగా సహకారం అందించారని అన్నారు.



మైక్రోసాఫ్ట్

'అమెరికా వెళ్లి అనేకమంది అగ్రశ్రేణి ఐటీ కంపెనీల సీఈవోలను కలిశాం. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌ను 10 నిమిషాలు సమయం ఇవ్వాలని అప్పట్లో బతిమాలుకున్నాం. 10 నిమిషాలు అపాయింట్‌మెంట్ కోరి 45 నిమిషాల పాటు ఆయనకు వివరించాం. ఒక్క మైక్రోసాఫ్ట్ తీసుకొస్తే దానివెనుక అనేక సంస్థలు వస్తాయని అప్పటి ఆలోచన. చెన్నై, ముంబయి, బెంగళూరు వంటి నగరాలకు వెళ్లి వచ్చాకే హైదరాబాద్‌ను ఎంచుకున్నారు.'

విజన్

## ఆనాడు కన్న కల ఈనాడు సాకారమైంది



'మహతీర్ మహమ్మద్ విజన్ 2020 గురించి చెప్పారు. ప్రమత్‌రాజ్ సహాయం తీసుకోమని మహతీర్ సూచించారు. ఆయన సలహా మేరకు విజన్ 2020 రూపొందించాం. విజన్ 2020 అన్నప్పుడు కొందరు 420 అని ఎగతాళి చేశారు. నేడు ఆ కల సాకారమైంది. విజన్ 2020తో ప్రారంభించిన వ్యవస్థలు ఇప్పుడు ఉజ్వలంగా ఉన్నాయి. 11 ఏళ్ల క్రితం నాటిన చెట్టులా ఐఎస్‌బీ కూడా వృద్ధి చెందింది.'

భవిష్యత్తు

## యువజనమే ఇండియాకి ఇవాళ ఆస్తి

'20 ఏళ్ల క్రితం హైదరాబాద్ తో ఇప్పటి హైదరాబాద్‌ను పోల్చుకుంటే ఊహకందని మార్పు ఉంది. ఐటీ, బయోటెక్ రంగాల్లో హైదరాబాద్ ఎంతో ప్రగతి సాధించింది. బయోటెక్నాలజీలో జినోమ్ వ్యాలీ కొత్త విప్లవం సృష్టించింది. మర్యాద ఇచ్చిపుచ్చుకోవడంలోనే పనులు సమకూరుతాయనే సూత్రం నమ్మాను. ఇప్పుడు నేను కొత్తగా ప్రతిపాదిస్తున్నది డెమొగ్రఫిక్ అడ్వాంటేజ్. యూరప్, జపాన్ లాంటి దేశాలు వృద్ధాప్యంలోకి చేరుకుంటున్నాయి. ఇప్పుడు భారత్‌కు ఉన్న అడ్వాంటేజ్ యువత. వారిని అవకాశాలుగా మలచుకోవాలి.'